# విశాల భారతి

18-07-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 194




## డేంజర్ జోన్‌లోకి నాగార్జునసాగర్..!

- సాగర్ నీటిమట్టం ప్రమాదకరంగా పడిపోయింది.
- 312 టీఎంసీలకు గానూ 137 టీఎంసీలే ఉన్నాయి
- సాగునీరే కాదు, తాగునీటికీ కరువొచ్చే ప్రమాదముంది
- నీళ్లు లేక 6.2 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోతోంది
- వ్యవసాయ పనులు లేక కూలీలు నగరాలకు వలసపోతున్నారు
- కృష్ణా ఎగువ ప్రాజెక్టుల నుండి వరద వస్తేనే గట్టెక్కుతుంది

02



## ఎస్సీ స్థానాలే లక్ష్యంగా బీజేపీ కొత్త వ్యూహం!

- 19 ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలే లక్ష్యంగా ప్రణాళిక
- రిజర్వేషన్ల రక్షణ తమ బాధ్యతని చాటి చెప్పడం
- మూసీ బాధితుల పట్ల కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడం
- బూత్ స్థాయిలో మోర్చా కార్యకర్తలను యాక్టివ్ చేయడం
- దళిత, గిరిజనులకు ఉన్నత పదవులిచ్చిన ఘనత బీజేపీదేనని ప్రచారం
- స్థానిక సమస్యలపై పోరాడుతూ ఓటర్ల నమ్మకాన్ని గెలవడం

02




## కురవి తహసీల్దార్ కార్యాలయంలో కదలని ఫైళ్లు

- కురవిలో కదలని ఫైళ్లు... కరిగిపోతున్న ప్రజల ఓర్పు..!
- ప్రజల సహనానికి చివరి పరీక్ష..!
- పెండింగ్‌ల వలయంలో కురవి తహసీల్దార్ కార్యాలయం

04

# సర్కారు సతమతం!

## ఉద్యోగాలు, ఫీజుల కోసం నిరుద్యోగులు, విద్యార్థుల ఆందోళనలు


### ఎల్ నినో ఎఫెక్ట్, కరెంట్ కోతలతో సాగు సంక్షోభం

### పెండింగ్ డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డ్ల సమస్యలు

### కాంట్రాక్టర్లు, అద్దె వాహనాల బిల్లుల కోసం సెక్రటేరియట్ ముట్టడి

### అధికార పార్టీ నేతల మధ్య అంతర్గత తగాదాలు

### పథకాలు ఇస్తున్నా ప్రచారంలో వెనుకబడటం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఊహించని రేంజ్‌లో రకరకాల ఇష్యూస్‌తో ఫుల్ ప్రెజర్‌లో కొట్టుమిట్టాడుతోంది. పబ్లిక్ ప్రాబ్లమ్స్ ఒకదాని తర్వాత ఒకటి క్యూ కడుతుండటంతో వేటిని హ్యాండిల్ చేయాలో తెలియక లీడర్స్ సతమతమవుతున్నారు. ముఖ్యంగా క్లైమేట్ చేంజ్ వల్ల ఎల్ నినో ఎఫెక్ట్ గట్టిగా పడటంతో అగ్రికల్చర్ సెక్టార్‌ను ట్రాక్‌లోకి తెచ్చేందుకు రూట్ మ్యాప్ దొరకడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీరు అందడం లేదని ఒక పక్క రైతులు రోడ్లపైకి వస్తుంటే, మరో పక్క 5 జిల్లాల్లో తీవ్రమైన తాగునీటి ఎద్దడి రావడంతో మహిళలు ఖాళీ బిందెలతో రాస్తారోకోలు చేస్తున్నారు. దీనికి తోడు స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కోసం డైరెక్ట్‌గా సెక్రటేరియట్ ముట్టడికి ప్లాన్ చేయడం, అశోక్‌నగర్ లాంటి ఏరియాల్లో నోటిఫికేషన్ల కోసం అభ్యర్థులు పెద్ద ఎత్తున ర్యాలీలు తీయడం లాంటి ఇన్సిడెంట్స్ అడ్మినిస్ట్రేషన్‌కు నిద్ర లేకుండా చేస్తున్నాయి. పబ్లిక్ నుంచి ఇలాంటి నెగెటివ్ వైబ్స్ వస్తుండటంతో రూలింగ్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా తెగ వర్రీ అవుతున్నారు. వాస్తవానికి రైతుల కోసం రైతుభరోసా ఫండ్స్ రిలీజ్ చేసినా, రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని కంప్లీట్ బడ్జెట్‌తో కొనుగోలు చేసినా జనాల్లో ఆ క్రెడిట్ కనిపించడం లేదు. సన్న వడ్లకు స్పెషల్ బోనస్ అనౌన్స్ చేసి, ఎంప్లాయ్‌స్‌కు ఏకంగా రూ.1.5 కోట్ల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ లాంటి క్రేజీ స్కీమ్స్ తెచ్చినా క్షేత్రస్థాయిలో మైలేజ్ రావడం లేదని ఇంటర్నల్ టాక్ నడుస్తోంది. స్వయంగా సీఎం నల్లగొండలో జరిగిన ఒక మీటింగ్‌లో మనం చేసిన మంచి పనులను జనాల్లోకి సరిగ్గా తీసుకెళ్లలేకపోతున్నామని ఓపెన్‌గా కామెంట్ చేశారు. ప్రీవియస్ గవర్నమెంట్ ఎంప్లాయ్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్‌లో పెట్టినా, తాము మాత్రం ప్రతినెలా రూ.1,100 కోట్లు కేటాయిస్తున్నా ఎక్కడా సాటిస్ఫాక్షన్ కనిపించడం లేదనే ఫ్రస్ట్రేషన్ లీడర్స్‌లో క్లియర్ గా కనిపిస్తోంది.

మిగతా 3లో..

# ధరణి అక్రమాలపై సిట్



- గ్రామీణ క్రీడాకారులకు టీజీ20 గొప్ప అవకాశం
- క్రీడా పాలసీ ద్వారా నగదు, ప్రభుత్వ ఉద్యోగాలు
- గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయికి మార్పు
- ప్రత్యేక క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు
- అంతర్జాతీయ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రాధాన్యత
- రాష్ట్ర ఆటగాళ్లు టీమ్ ఇండియాలో రాణించాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నిర్వహించిన కీలక సమావేశం అనేక కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితులపై లోతుగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల సుమారు 40 శాతం వర్షపాతం లోటు నమోదైనట్లు గుర్తించారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాల పై పడే ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలు కోసం ఆర్థిక సహకారం అందించాలని కోరనుంది.

మిగతా 3లో..

# ఇస్రోకు ఏమైంది..?

- ప్రైవేట్ సంస్థల భారీ ప్యాకేజీల కోసం సైంటిస్టులు తప్పుకున్నారు
- బెంగళూరు, తిరువనంతపురం కేంద్రాల నుండి కీలక నిపుణులు వీడారు
- ప్రభుత్వ లిమిటెడ్ శాలరీల వల్లే ఈ వలసలు జరుగుతున్నాయి
- రాజీనామా అనుమతులను నేరుగా ఢిల్లీ హెడ్ ఆఫీస్‌కు బదిలీ చేశారు
- బలవంతపు రూల్స్ ఆపి, ఇన్సెంటివ్స్, ఆర్థిక భద్రత పెంచాలి
- ఇది సాధారణ అడ్మినిస్ట్రేటివ్ మార్పే, ప్రాజెక్టులు ఆగిపోవు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎన్నో ఏండ్ల తర్వాత అంతరిక్ష పరిశోధన రంగంలో భారత్ ఒక నయా హిస్టరీ క్రియేట్ చేస్తూ గ్లోబల్ స్టేజ్ పై తన సత్తా చాటుతోంది. ప్రస్తుతం చంద్రయాన్-3, గగన్‌యాన్ లాంటి మోస్ట్ ప్రతిష్టాత్మక మిషన్లతో అగ్ర దేశాలకు గట్టి పోటీ ఇస్తున్న తరుణంలో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌కు ఒక భారీ షాక్ తగిలింది. గత కొన్ని నెలలుగా దాదాపు 120 మందికి పైగా సీనియర్ సైంటిస్టులు టెక్నికల్ నిపుణులు ఒక్కొక్కరుగా సంస్థకు గుడ్‌బై చెప్పడం ఇస్రోను తీవ్ర ఆందోళనలోకి నెట్టేసింది. చంద్రయాన్ సక్సెస్ వెనుక ఉన్న బ్రెయిన్స్ ఇలా తప్పుకోవడంతో

మిగతా 2లో..



## 76 వేల జాబ్స్.. రెండున్నరేళ్లలో రికార్డు

- విద్య, వైద్యంపై ఖర్చు రాష్ట్ర అభివృద్ధికి కీలకం
- 76 వేల ఉద్యోగాల భర్తీ, త్వరలో మరిన్ని వైద్య పోస్టులు
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం తుది దశలో ఉంది
- 44 వేల పడకలతో దేశంలోనే తెలంగాణ ముందంజ
- ఈఎస్ఐ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సౌకర్యాలు
- మందుల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా రూ. 30 కోట్ల కేటాయింపు

03



## రైతులపై కక్షనా.. బీఆర్ఎస్ పార్టీపై కక్షనా..?


- రైతులను వేధిస్తూ బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- ఎల్ నినోతో పంటలు ఎండిపోయినా ప్రభుత్వం నిర్లక్ష్యం
- ప్రాజెక్టులు ఉన్నా రాష్ట్రంలో దారుణమైన నీటి ఎద్దడి
- కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరమే రాష్ట్రానికి దిక్కని వెల్లడి

03

## టోల్ తీస్తున్నారు.. సౌకర్యాలు ఎక్కడ?

- వసూళ్ల పై ఉన్న శ్రద్ధ, కనీస వసతులపై లేదు
- రోడ్డు నిర్మాణం పూర్తికాకుండానే టోల్ వసూలు
- సరైన సూచిక బోర్డులు లేక ప్రమాదాలు
- నిబంధనలకు విరుద్ధంగా టోల్ ప్లాజా ఏర్పాటు
- లోపాలపై చర్యలు తీసుకోవడంలో విఫలం
- సమగ్ర విచారణ జరిపి ప్రమాణాలు మెరుగుపరచాలి

02



# డేంజర్ జోన్‌లోకి నాగార్జునసాగర్..!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల లైఫ్‌లైన్‌గా నిలిచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రస్తుతం ఎల్ నినో ఎఫెక్ట్‌తో తీవ్ర జల సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 590 అడుగులు కాగా గురువారం సాయంత్రానికి అది 513.60 అడుగులకు పడిపోవడం పరిస్థితి తీవ్రతను చూపుతోంది. సాగర్ మొత్తం స్టోరేజ్ కెపాసిటీ 312.04 టీఎంసీలు అయితే ప్రస్తుతానికి కేవలం 137.86 టీఎంసీల వాటర్ మాత్రమే అందుబాటులో ఉంది. డెడ్ స్టోరేజీ మట్టమైన 510 అడుగులకు నీరు కేవలం 3.6 అడుగుల దూరంలోనే ఉండటంతో అటు సాగునీరు ఇటు తాగునీటి సరఫరాపై నీలినీడలు కమ్ముకున్నాయి. నీటిమట్టం ఇంకాస్త తగ్గితే కనీసం తాగునీటిని లిఫ్ట్ చేయడం కూడా ఇంపాజిబుల్ అవుతుంది. వర్షాలు పడకపోవడంతో జలాశయం అడుగంటిపోవడం ఉమ్మడి జిల్లా ప్రజల్లో పెద్ద టెన్షన్‌ను క్రియేట్ చేస్తోంది. ఈ జల సంక్షోభం కారణంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని దాదాపు 6.2 లక్షల ఎకరాల ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. నారుమడులు పోయడానికి సరిపడా నీరు లేకపోవడంతో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలను ఇంట్లోనే దాచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. సాధారణంగా జూలై ఫస్ట్ వీక్‌లోనే సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి ఎడమ కాల్వకు వాటర్ రిలీజ్ చేయడం ఒక ఆనవాయితీగా వచ్చేది. ఈసారి సీన్ రివర్స్ కావడంతో దాదాపు 24 మండలాల్లో వరి సాగు ఇంకా ప్రాథమిక దశకు కూడా నోచుకోలేదు. ప్రత్యామ్నాయంగా బోర్ల కింద వ్యవసాయం చేద్దామన్నా భూగర్భ జలాలు భారీగా పడిపోవడంతో నారుమడులు ఎండిపోతున్నాయి. ఎల్ నినో తీవ్రత వ్యవసాయ రంగాన్ని ఎలా దెబ్బతీస్తుందో సాగర్ ఆయకట్టు రైతుల ప్రస్తుత దీన స్థితే ఒక లైవ్ ఎగ్జాంపుల్. ఏటా సకాలంలో నారుమడి పోసి శ్రావణ మాసంలో నాట్లు వేసే రైతులకు ఈసారి అసలు నాగలి పట్టే చాన్స్ కూడా రాలేదు. విత్తనాలు, ఎరువుల కోసం ఇప్పటికే బ్యాంకులు, బయట వడ్డీ వ్యాపారుల దగ్గర భారీగా అప్పులు చేసి పెట్టుబడులు



పెట్టారు. ఇప్పుడు ప్రకృతి సహకరించకపోవడంతో ఆ అప్పులు ఎలా తీర్చాలో తెలియక సన్న, చిన్నకారు రైతులు తీవ్రమైన గుబులుతో గడుపుతున్నారు. ఒకవేళ జూలై గడిచిపోయి ఆగస్టులో ఆలస్యంగా నాట్లు వేసినా ఆ పంట కాలం పూర్తిగా చలికాలంలోకి ప్రవేశిస్తుంది. దీనివల్ల చలి తీవ్రత పెరిగి వరి గింజ గట్టిపడకుండా కేవలం పొట్టుగా మారిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఆలస్యంగా సాగు చేయడం వల్ల పెట్టుబడి నష్టపోవడంతో పాటు క్వాలిటీ లేని దిగుబడి వచ్చే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. వరి సాగు నిలిచిపోవడం కేవలం రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై, డైరీ రంగంపై చైన్ రియాక్షన్ లాంటి ప్రభావాన్ని చూపిస్తుంది. పంటలు పండకపోతే పశువులకు మేత దొరకడం కష్టమై రాబోయే రోజుల్లో పెద్ద డెయిరీ సంక్షోభం ఏర్పడే ఛాన్స్ స్పష్టంగా ఉంది. పల్లెల్లో వ్యవసాయ పనులు దొరక్కపోవడంతో కూలీల బ్రతుకులు రోడ్డున పడే పరిస్థితి వచ్చి వారు ఉపాధి కోసం హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వలస బాట పట్టే ప్రమాదం ఉంది. ప్రకృతి సృష్టించిన ఈ కరువు పరిస్థితులకు తోడు ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లోపం కూడా ఒక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరుకుంటుందని ముందే ఊహించినా వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల వైపు రైతులను అలర్ట్ చేయడంలో విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో బోర్లపై ఆధారపడి పంటలు కాపాడుకుంటున్న రైతులకు ప్రభుత్వం కరెంట్ కోతలు లేకుండా ఉచిత విద్యుత్ సరఫరాను నిరంతరం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతానికి పశ్చిమ కనుమల్లో వర్షాలు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయనే వార్తలు కొంత ఊరట కలిగిస్తున్నా ఆ నీరు సాగర్ వరకు రావడానికి చాలా సమయం పడుతుంది. ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ వంటి పెద్ద ప్రాజెక్టులు పూర్తిగా నిండాలి. ఆపై శ్రీశైలానికి భారీగా వరద వచ్చి అక్కడి నుండి సాగర్‌కు కనీసం లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తేనే ఈ కరువు కష్టాల నుండి గట్టెక్కడం సాధ్యమవుతుంది. అంతవరకు జల వనరులను ఆచితూచి వాడుకుంటూ వర్షాల కోసం ఎదురుచూడటం మినహా వేరే మార్గం కనిపించడం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును నమ్ముకున్న లక్షలాది మంది రైతుల భవితవ్యం ఇప్పుడు పూర్తిగా ప్రకృతి కరుణపైనే ఆధారపడి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులోకి వరద నీరు చేరితేనే ఈ సీజన్ పంటలు బ్రతికే అవకాశం ఉంటుంది. లేదంటే సాగునీటి కొరతతో పాటు ఉమ్మడి జిల్లాల్లో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు అల్లాడిపోయే పరిస్థితులు వస్తాయి. ఇప్పటికైనా అధికారులు అలర్ట్ అయి వాటర్ మేనేజ్‌మెంట్‌ను పకడ్బందీగా అమలు చేస్తూ అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడాలి. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి నైతిక మద్దతు ఇవ్వడంతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూపించడం పాలకుల తక్షణ కర్తవ్యం.



## సీఎం చంద్రబాబును కలిసిన వల్లారపు

**సికింద్రాబాద్, విశాల భారతి :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని సికింద్రాబాద్ తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపథం కార్యక్రమం బౌద్ధనగర్ డివిజన్ పార్సీగుట్టలో ఘన విజయం సాధించిన విషయం చంద్రబాబుకు వివరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ....... అందరు కష్టపడి పార్టీ పటిష్టతకు పని చేయాలని, ప్రజలతో మమేకమై ఉండాలని చంద్రబాబు ఆదేశించారని అన్నారు

# ఇస్రోకు ఏమైంది..?

మొదటిపేజీ తరువాయి

మన స్పేస్ రీసెర్చ్ ఫ్యూచర్ ఏంటనే ప్రశ్నలు వస్తున్నాయి. స్పేస్ రేసులో దూసుకుపోతున్న టైంలో ఇంతమంది కోర్ టీమ్ మెంబర్స్ రిజైన్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ సడన్ ఎగ్జిట్స్ వల్ల ఇస్రోకు చెందిన రెండు అత్యంత కీలకమైన రీసెర్చ్ సెంటర్ల ఆపరేషన్స్ ఘోరంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ నుండి ఏకంగా 80 మందికి పైగా టాప్ సైంటిస్టులు బయటకు వచ్చేశారు. వీరిలో స్పేస్ డాకింగ్ ప్రయోగం ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన ఆదిత్య రాళ్లపల్లితో పాటు చంద్రయాన్3 సిమ్యులేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ లాంటి వెరీ ఇంపార్టెంట్ పర్సన్స్ ఉన్నారు. మరోవైపు తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ నుండి 20 మందికి పైగా సీనియర్ మోస్ట్ శాస్త్రవేత్తలు వాలంటరీ రిటైర్‌మెంట్ లేదా రాజీనామాలు సమర్పించారు. ఇందులో ఎల్‌విఎమ్3 లాంచ్ వెహికల్ ప్రోగ్రామ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా సేవలు అందించిన విక్టర్ జోసెఫ్ లాంటి కీలక లీడర్ కూడా ఉన్నారు. ఈ ఊహించని మాస్ రెసిగ్నేషన్స్ వెనుక అసలు రీజన్ ఏంటంటే ఇండియాలో శరవేగంగా విస్తరిస్తున్న ప్రైవేట్ స్పేస్ సెక్టార్. ప్రైవేట్ కంపెనీలు ఈ సైంటిస్టులకు కళ్ళు చెదిరే భారీ ప్యాకేజీలు ఇస్తూ ఆకర్షిస్తున్నాయి. స్పేస్ రంగాన్ని ఓపెన్ చేసాక మన దేశంలో అగ్నికుల్ కాస్మోస్, స్కైరూట్ ఏరోస్పేస్, పిక్సెల్ లాంటి స్పేస్ స్టార్టప్‌లు నెక్స్ట్ లెవెల్ గ్రోత్ చూపిస్తున్నాయి. వీటికి ఎక్స్‌పర్ట్ సైంటిస్టుల అవసరం చాలా ఎక్కువగా ఉండటంతో ఇస్రో టాలెంట్‌కు కార్పొరేట్ రేంజ్ సాలరీలు ఆఫర్ చేస్తున్నాయి. ప్రభుత్వ పేస్కేల్ రూల్స్ వల్ల ఇస్రోలో లిమిటెడ్ శాలరీలు మాత్రమే ఉంటాయి. గతంలో ఇస్రో రిక్రూట్‌మెంట్‌కు వచ్చిన ఐఐటీ గ్రాడ్యుయేట్లలో దాదాపు 60% మంది తక్కువ జీతాలు చూసి జాయిన్ అవ్వకుండానే వెనక్కి వెళ్లిపోయారని ఎస్. సోమనాథ్ చెప్పడం పరిస్థితి తీవ్రతను చెప్తోంది. టాప్ క్లాస్ సైంటిస్టుల రాజీనామాలతో అలర్ట్ అయిన కేంద్ర ప్రభుత్వం గగన్‌యాన్ లాంటి మెగా



ప్రాజెక్టులు ఆగకూడదని కొన్ని కఠినమైన రూల్స్ తీసుకొచ్చింది. సైంటిస్టుల ఎగ్జిట్ ప్రాసెస్ కంట్రోల్ చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ ఈ నెల 14న ఒక కొత్త అడ్మినిస్ట్రేటివ్ మెమోరాండం రిలీజ్ చేసింది. పాత 2020 నిబంధనల ప్రకారం ఇస్రో రీజినల్ సెంటర్ల డైరెక్టర్లకే రాజీనామాలను అప్రూవ్ చేసే పవర్స్ ఉండేవి. కొత్త రూల్స్ ప్రకారం ప్రాజెక్టులు రన్ అవుతున్నప్పుడు గ్రూప్ ఏ సైంటిస్టులు ఇచ్చే రిజైన్ లెటర్స్ లేదా వీఆర్ఎస్ అప్లికేషన్స్ నేరుగా ఢిల్లీలోని మెయిన్ హెడ్ ఆఫీస్ పంపాలి. అక్కడ తుది అనుమతి వస్తేనే రిలీవ్ చేస్తారు. ప్రాజెక్టుల మధ్యలో శాస్త్రవేత్తలను నార్మల్ పద్ధతిలో వదిలేయడానికి వీల్లేదని స్ట్రిక్ట్ ఆర్డర్స్ పాస్ చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కొత్త కఠిన నిర్ణయాలపై స్పేస్ ఎక్స్‌పర్ట్స్ నుండి డిఫరెంట్ ఒపీనియన్స్ వస్తున్నాయి. కేవలం అడ్మినిస్ట్రేటివ్ ఆంక్షలు పెట్టడం లేదా సైంటిస్టులను బలవంతంగా సంస్థలో లాక్ చేయడం వల్ల వాళ్లకు పనిపై ఆసక్తి తగ్గుతుందని కొందరు మాజీ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రైవేట్ స్టార్టప్‌లు ఇస్రో కంటే బెటర్ ఫైనాన్షియల్ బెనిఫిట్స్ తో పాటు ఫ్లెక్సిబిలిటీ ఇస్తున్నప్పుడు మన గవర్నమెంట్ కూడా ఇస్రోలోని ఇంటర్నల్ లోపాలను సరిదిద్దాలి. శాస్త్రవేత్తలకు ఇచ్చే ఇన్సెంటివ్స్ పెంచకుండా కేవలం రూల్స్ మార్చడం వల్ల లాంగ్ రన్ లో ఎలాంటి యూజ్ ఉండదు.

# ఆదిలాబాద్ జిల్లాకు గర్వకారణం..




- **ఇచ్చోడకు చెందిన ప్రశాంత్ కొండకు జాతీయ స్థాయి CSC అవార్డు**
- **తెలంగాణ నుంచి అత్యధిక డిజిటల్ లావాదేవీల నమోదుకు గుర్తింపు**

**ఆదిలాబాద్, విశాల భారతి న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన ప్రశాంత్ కొండ జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన CSC దివస్-2026 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి అత్యధిక డిజిటల్ సేవల లావాదేవీలు నిర్వహించినందుకు ఆయన ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. జూలై 17న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలోని ధోనో ధన్యో ఆడిటోరియంలో నిర్వహించిన CSC Diwas-2026 వేడుకల్లో దేశవ్యాప్తంగా విశేష సేవలు అందించిన కేవలం 25 మంది VLEలు (Village Level Entrepreneurs) మాత్రమే ఈ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. వారిలో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రశాంత్ కొండ ఒక్కరే ఎంపిక కావడం విశేషం. దీంతో ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ ప్రాంతానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, బీమా, డిజిటల్ సేవలను సమర్థవంతంగా అందిస్తూ అత్యధిక లావాదేవీలు నమోదు చేసినందుకు ప్రశాంత్ కొండను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారంతో సత్కరించారు. CSC eGovernance Services India Limited మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అఖిల్ కుమార్ చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కొండ మాట్లాడుతూ.. ఈ జాతీయ స్థాయి గుర్తింపు తనకు మాత్రమే కాకుండా ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ ప్రాంత ప్రజలందరికీ దక్కిన గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రజలకు మరింత నాణ్యమైన డిజిటల్ సేవలను అందించేందుకు భవిష్యత్తులోనూ మరింత కృషి చేస్తానని తెలిపారు. ప్రశాంత్ కొండ జాతీయ స్థాయి అవార్డు అందుకోవడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సహచర VLEలు, స్నేహితులు, ప్రజలు అభినందనలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటిన ప్రశాంత్ కొండను పలువురు కొనియాడారు.

# టోల్ తీస్తున్నారు.. సౌకర్యాలు ఎక్కడ?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల శివారులోని జాతీయ రహదారి-61పై నెలకొన్న టోల్ ప్లాజా నిర్వహణ తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు భద్రతతో పాటు మెరుగైన సౌకర్యాలు అందించడం సదరు సంస్థల ప్రధాన బాధ్యత. కానీ, ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా వసూళ్లే పరమావధిగా తయారైంది. ప్రతిరోజూ వేలాది వాహనాల నుంచి భారీగా రుసుము వసూలు చేస్తున్నప్పటికీ, కనీస మౌలిక వసతులు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమవుతోంది. రహదారి ప్రమాణాలు, ప్రయాణికుల రక్షణ అంశాలను గాలికి వదిలేసి లాభాలకే ప్రాధాన్యత ఇస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ ప్లాజా నిర్వహణపై దృష్టి సారించాలని, లోపాలను సరిదిద్దాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు సైతం ఈ సమస్యను పట్టించుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. నిర్మల్ నుంచి మహారాష్ట్రలోని కళ్యాణ్ వరకు సాగే ఈ కీలక రహదారిపై 2019లో ఈ టోల్ ప్లాజాను ఏర్పాటు చేశారు. నిజానికి భైంసా మండలంలోని మాటేగాం వద్ద దీనిని నిర్మించాలని ముందే ప్రణాళికలు సిద్ధం చేశారు. అక్కడ అవసరమైన డివైడర్లు, టోల్ బూత్‌లు, సూచిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. అయితే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే హుటాహుటిన దిలావర్‌పూర్ వద్ద టోల్ గేటును ప్రారంభించడం పలు అనుమానాలకు దారితీస్తోంది. అప్పట్లో స్థానిక గ్రామాల ప్రజలు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. నియమ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ మార్పుపై ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. ఈ నిర్ణయం ఎవరి ప్రయోజనాల కోసం తీసుకున్నారో తెలియక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పక్కా ప్రణాళికతో కాకుండా మొక్కుబడిగా ఏర్పాటు చేసిన ఈ టోల్ కేంద్రం కారణంగా ప్రయాణికులు నిత్యం



ఇబ్బందుల పాలవుతున్నారు. జాతీయ రహదారుల నిబంధనల ప్రకారం నాలుగు లేన్ల రహదారి పనులు పూర్తిస్థాయిలో పూర్తయిన తర్వాతే టోల్ వసూళ్లు చేపట్టాలి. కానీ, దిలావర్‌పూర్ వద్ద ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కేవలం డబుల్ రోడ్డు మాత్రమే అందుబాటులో ఉంది. అయినప్పటికీ, నిబంధనలను బేఖాతరు చేస్తూ వసూళ్లు నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. ఈ మార్గం గుండా ప్రతిరోజూ సుమారు ఐదు వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. తద్వారా ఏటా కోట్ల రూపాయల ఆదాయం టోల్ సంస్థకు సమకూరుతోంది. ఇంత పెద్ద మొత్తంలో ఆదాయం వస్తున్నా, ఆ నిధులను రహదారి అభివృద్ధికి లేదా సౌకర్యాల కల్పనకు ఖర్చు చేయకపోవడం దారుణం. కేవలం సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. రహదారి వెడల్పు పనులు పూర్తికాకుండానే వసూళ్లు చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టోల్ ప్లాజా వద్ద కనీస వసతులు కూడా లేకపోవడం ప్రయాణికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రయాణంలో అలసిపోయిన వారికి అవసరమైన పరిశుభ్రమైన మరుగుదొడ్లు ఇక్కడ కనిపించవు. అత్యవసర సమయంలో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షించే అత్యవసర వైద్య సహాయ కేంద్రం అస్సలు లేదు. కనీసం ప్రథమ చికిత్సకు అవసరమైన వస్తువులు కూడా అక్కడ అందుబాటులో ఉండటం లేదు. సుదీర్ఘ ప్రయాణాలు చేసే వారికి కనీస విశ్రాంతి గదులు లేకపోవడంతో మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టోల్ వసూలు చేసే సమయంలో చూపే వేగం, వసతులు కల్పించే విషయంలో మాత్రం కనిపించడం లేదు. బాధ్యతాయుతమైన సంస్థగా కనీస య కోణాన్ని కూడా యాజమాన్యం ప్రదర్శించకపోవడం విచారకరమైన అంశం. అధికారులు వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సురక్షిత ప్రయాణానికి అత్యంత కీలకమైన హెచ్చరిక బోర్డులు, సూచిక బోర్డుల విషయంలో కూడా ఇక్కడ తీవ్ర లోపాలు ఉన్నాయి. టోల్ ప్లాజాకు వంద మీటర్ల దూరంలో ఉండాల్సిన హెచ్చరిక బోర్డులు సరిగ్గా కనిపించడం లేదు. ముఖ్యంగా కొత్తగా ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, టోల్ ప్లాజాను గుర్తించడంలో విఫలమవుతున్నారు. చివరి నిమిషంలో టోల్ గేటును గమనించి అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వల్ల వెనుక వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. ఇలాంటి ఘటనల వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా, యాజమాన్యం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అత్యంత దారుణం. రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. సరైన విద్యుత్ దీపాలు, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు భయంభయంగానే ప్రయాణిస్తున్నారు. భద్రతా ప్రమాణాలను విస్మరిస్తూ కేవలం లాభాల కోసం ప్రాకులాడుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల బాధ్యులు తరచూ రాకపోకలు సాగిస్తుంటారు. వారు ఈ లోపాలను స్వయంగా గమనిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ టోల్ ప్లాజా వ్యవహారంలో ఉన్న అంతర్గత రాజకీయాలు, ఆర్థిక ప్రయోజనాలే అధికారుల మౌనానికి కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా, ఎందుకు మౌనంగా ఉంటున్నారో వివరణ ఇవ్వాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జాతీయ రహదారుల సంస్థ (NHAI) అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలి. నిబంధనల ప్రకారం టోల్ వసూళ్లు జరుపుతున్నారా? లేదా? అనే అంశంపై లోతైన దర్యాప్తు అవసరం. ప్రజల సంక్షేమం దృష్ట్యానైనా వెంటనే స్పందించి, తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లేనిపక్షంలో స్థానిక ప్రజలు ఆందోళనలను మరింత ఉధృతం చేసే అవకాశం ఉంది. ప్రతి వాహనదారుడు చెల్లించే ప్రతి రూపాయికి, దానికి తగిన సౌకర్యాలు మరియు భద్రతను అందించడం సదరు సంస్థల నైతిక బాధ్యత. దిలావర్‌పూర్ టోల్ ప్లాజా విషయంలో "వసూళ్లలో వేగం, వసతుల్లో శూన్యం" అన్న చందంగా పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందించి, సమస్యలను పరిష్కరిస్తారా? లేక నిర్లక్ష్యధోరణి ఇలాగే కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది. పాలకుల నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు ప్రమాదాల బారిన పడకూడదన్నది అందరి ఆకాంక్ష. నిబంధనలను పక్కాగా అమలు చేసి, వాహనదారులకు మెరుగైన సేవలందించే విధంగా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలి. నాణ్యమైన రోడ్లు, మెరుగైన వసతులు కల్పించినప్పుడే టోల్ చెల్లించే వాహనదారులకు తృప్తి లభిస్తుంది. లేకపోతే ఇదే అశాస్త్రీయమైన నిర్వహణ కొనసాగి, విమర్శలకు ఆస్కారం కలిగిస్తూనే ఉంటుంది. సంబంధిత శాఖ అధికారులు ఇకనైనా మేల్కొంటారని ఆశిద్దాం.

# ఎస్సీ స్థానాలే లక్ష్యంగా బీజేపీ కొత్త వ్యూహం!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై జెండా పాతాలని కమలదళం కొత్త వ్యూహాలను సిద్ధం చేస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇటీవల ఎస్సీ మోర్చా సమావేశంలో చేసిన కీలక వ్యాఖ్యలు పార్టీ భవిష్యత్తు ప్రణాళికలను స్పష్టం చేస్తున్నాయి. అధికార పీఠాన్ని దక్కించుకోవాలంటే ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాల్లో విజయఢంకా మోగించడం అత్యవసరమని ఆయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత ఓటర్లు అత్యంత నిర్ణయాత్మక శక్తిగా ఉంటూ గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నారు. ఈ నియోజకవర్గాలపై పట్టు సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అధిష్ఠానం పిలుపునిచ్చింది. గత ఎన్నికల్లో చోటుచేసుకున్న లోపాలను సరిదిద్దుకుంటూ ఈసారి క్షేత్రస్థాయి నుంచి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు బీజేపీ అగ్రనాయకత్వం సమాయత్తమవుతోంది. ఈ కీలక మార్పులు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో ఎలాంటి సంచలనాలకు దారితీస్తాయోనని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో దళిత ఓటర్ల ప్రభావం అపారమైనది. ప్రస్తుతం రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో 19 నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే రిజర్వుడ్



స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా 14 స్థానాలను కైవసం చేసుకుని తన పట్టును నిరూపించుకుంది. అదే సమయంలో బీజేపీ ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న కమలదళం, ఈసారి ఆ పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రతి నియోజకవర్గంలోనూ దళిత ఓటర్లు గెలుపోటములను ప్రభావితం చేసే స్థితిలో ఉన్నందున, వారి మద్దతును కూడగట్టుకోవడం అధికారం దక్కించుకోవడానికి అనివార్యమని పార్టీ గుర్తించింది. అందుకే పకడ్బందీగా ఈ స్థానాలను లక్ష్యంగా చేసుకొని బలమైన కార్యాచరణను రూపొందిస్తోంది. రాజ్యాంగం మార్పుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడం బీజేపీ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల రద్దు అంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాలను ప్రజల్లోకి వెళ్లి ఖండించాలని పార్టీ నాయకులు నిర్ణయించుకున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాతే అక్కడ దళితులకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు దక్కాయనే విషయాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. రిజర్వేషన్లను కాపాడిన చరిత్ర కేవలం తమకే ఉందని కమలదళం బలంగా నమ్ముతోంది. దళితుల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలోనే దళితుల సంక్షేమం పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నిస్తూ రాజకీయ వేడిని పెంచేందుకు సిద్ధమవుతోంది. ఆ పార్టీ చేస్తున్న ఆరోపణలు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కసరత్తులు చేస్తోంది. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మూసీ సుందరీకరణ ప్రాజెక్టును కూడా బీజేపీ ఆయుధంగా మలుచుకుంది. ఈ ప్రాజెక్టు పేరుతో పేద దళిత బస్తీల ప్రజలను రోడ్డున పడేస్తున్నారని, వారికి సరైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తీవ్రస్థాయిలో విమర్శిస్తోంది. దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తోంది. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసి ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ భావిస్తోంది. మూసీ ప్రాజెక్టు బాధితుల పక్షాన నిలిచి, వారికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రజాదరణను దెబ్బతీయాలని యోచిస్తోంది. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం ద్వారా దళిత ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందో రాబోయే రోజుల్లో స్పష్టమవుతుంది. బీజేపీ ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుని ఎస్సీ నియోజకవర్గాల్లో పర్యటనలు మొదలుపెట్టింది. బూత్ స్థాయి నుంచి ఎస్సీ మోర్చా కార్యకర్తలను యాక్టివేట్ చేస్తూ, ప్రతి దళిత వాడలోనూ స్థానిక సమస్యలపై పోరాడేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్రా లోన్లు, స్టాండప్ ఇండియా, పీఎం ఆవాస్ యోజన వంటి పథకాల లబ్ధిదారులను నేరుగా కలిసేందుకు డోర్‌టుడోర్ క్యాంపెయిన్ నిర్వహించనుంది. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని ప్రతి ఇంటికి చేరవేయడం ద్వారా విశ్వసనీయతను పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, పార్టీకి మద్దతు పెంచే దిశగా అడుగులు వేస్తోంది.




## విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు

**విశాలభారతి, ఆర్మూర్:** మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ ప్రాంతంలో గల కాంతి హై స్కూల్ లో శుక్రవారం రోజు విద్యార్థులకు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ సబ్ ఇన్స్పెక్టర్ యాసిర్ అర్ఫత్, మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ముఖ్యంగా నాలుగు అంశాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మత్తు పదార్థాల నిర్మూలన, డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగం కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆన్‌లైన్ మోసాలు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, ఓటీపీ (OTP) షేరింగ్, సోషల్ మీడియా వాడకంలో విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమాల పాలన చేయాలని మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

**షీ టీమ్స్ (SHE Teams) రక్షణ:**

బాలికలు, మహిళల రక్షణ కోసం తెలంగాణ పోలీసులు అందిస్తున్న 'షీ టీమ్స్' సేవలను వివరించారు. వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశాంక్, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, షిటీం సభ్యులు విఘ్నేష్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కురవి తహసీల్దార్ కార్యాలయంలో కదలని ఫైళ్లు

- కురవిలో కదలని ఫైళ్లు... కరిగిపోతున్న ప్రజల ఓర్పు..!
- ప్రజల సహనానికి చివరి పరీక్ష..!
- పెండింగ్‌ల వలయంలో కురవి తహసీల్దార్ కార్యాలయం...
- పరిష్కారం కోసం ప్రజల నిరీక్షణ..!
- కురవిలో పరిపాలన పట్టాలు తప్పిందా...?
- కదలని ఫైళ్లతో ప్రజల ఆవేదన..!
- దరఖాస్తులు పెండింగ్... ప్రజలు పరుగులు...
- కురవి తహసీల్దార్ కార్యాలయంపై తీవ్ర విమర్శలు..!
- ప్రజా సేవలు ఎక్కడ...? కురవి తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లకు బ్రేక్..!
- ఫైళ్లు ముందుకు కదలవు... ప్రజల కష్టాలు మాత్రం ఆగవు..!
- కురవి తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్ల స్తబ్దత...
- ప్రజల్లో పెరుగుతున్న అసహనం..!
- పెండింగ్‌ల పరిపాలనకు కురవి కేంద్రబిందువా...?
- ప్రజల నుంచి ప్రశ్నల వర్షం..!




**కురవి విశాల భారతి:**

ప్రభుత్వ కార్యాలయం అంటే ప్రజలకు న్యాయం జరిగే స్థలం కావాలి. సమస్యకు పరిష్కారం దొరికే వేదిక కావాలి. కానీ మహబూబాబాద్ జిల్లా కురవి మండల తహసీల్దార్ కార్యాలయం చుట్టూ వినిపిస్తున్న ప్రజల మాటలు మాత్రం వేరే చిత్రాన్ని చూపిస్తున్నాయి. దరఖాస్తు చేస్తే పని పూర్తవుతుందన్న నమ్మకం క్రమంగా కరిగిపోతోందని, కార్యాలయానికి వెళ్తే ఒక కౌంటర్ నుంచి మరో కౌంటర్‌కు, ఒక టేబుల్ నుంచి మరో టేబుల్‌కు, చివరకు "పెండింగ్‌లో ఉంది" అనే ఒక్క మాటతోనే తిరిగి పంపిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుకోవడానికి అవసరమైన అన్ని పత్రాలు సమర్పించినా నెలలు గడుస్తున్నా ఫైళ్లు ముందుకు కదలడం లేదని బాధితులు వాపోతున్నారు. ప్రతిసారి "పైన ఉంది", "ప్రాసెస్‌లో ఉంది", "కొన్ని రోజులు ఆగండి" అనే సమాధానాలే వినిపిస్తున్నాయని చెబుతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన కార్యాలయంలో ఫైళ్లకు కాళ్లు మొలవకపోతే, ప్రజల ఆశలకు రెక్కలు ఎలా వస్తాయని మండలవాసులు ప్రశ్నిస్తున్నారు. రోజువారీ కూలి చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే పేదలు ఒక్కోసారి కార్యాలయానికి రావడానికి వందల రూపాయలు ఖర్చు చేసి, పని జరగక మళ్లీ వెనుదిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. వారి సమయం పోతుంది... కూలి పోతుంది... ఆశ పోతుంది... కానీ ఫైళ్లు మాత్రం అదే బల్లపై నిద్రపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కళ్యాణలక్ష్మి దరఖాస్తుల విషయంలోనూ జాప్యాలు, ఫైళ్లు కదలడం లేదనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. కొందరు ప్రజలు "డబ్బు లేకపోతే ఫైళ్లు కదలవా?" అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమా కాదా అనేది సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అంశమే అయినప్పటికీ, ప్రజల్లో ఇలాంటి సందేహాలు రావడమే పరిపాలనా వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటోందనే సంకేతంగా భావించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు వేగవంతమైన సేవలే లక్ష్యమని ప్రకటిస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆలస్యం, నిరీక్షణ, నిరాశ మాత్రమే కనిపిస్తోందని ప్రజలు అంటున్నారు. కార్యాలయాల గడపలు అరిగిపోతున్నాయి... చెప్పుల అరికాళ్లు చిరిగిపోతున్నాయి... కానీ ఫైళ్లు మాత్రం అదే చోట నిలిచిపోతున్నాయనే ఆవేదన ప్రతి గ్రామంలో వినిపిస్తోంది.

**అసలేం జరుగుతోంది...? ఎందుకింత అలసత్వం...?**

పేద ప్రజల సమస్యలకు విలువ లేదా..? అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులు ఎందుకు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి..? ప్రతి సమస్యకూ "పెండింగ్" అనే ఒక్క సమాధానమే ఎందుకు..? ప్రజల సహనాన్ని పరీక్షించడం పరిపాలనా విధానమా..? లేక వ్యవస్థలో ఎక్కడైనా లోపాలు చోటుచేసుకున్నాయా..? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ప్రజలు అంటున్నారు. "స్వయంగా వీరభద్రస్వామియే దిగివచ్చి రక్షించాలా..?" అనే ఆవేదనతో ప్రజలు మాట్లాడుకునే పరిస్థితి రావడం కురవి మండల పరిపాలనా వ్యవస్థకు ఆందోళనకర సంకేతమని పలువురు పేర్కొంటున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును వెంటనే సమీక్షించి, జాప్యానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## కోర్టు పేషీలకు గైర్హాజరు

- ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు: ఎస్సై రవికుమార్.



**మరిపెడ, విశాల భారతి:** వేర్వేరు కేసుల్లో కోర్టు పేషీలకు హాజరు కాకపోవడంతో వారిపై జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలులో భాగంగా ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం, కొత్తపల్లి సందీప్ (బొడ్లాడ గ్రామం), పత్తి నాగయ్య (కుమ్మరికుంట్ల గ్రామం) వేర్వేరు కేసుల్లో కోర్టు విచారణకు పలుమార్లు హాజరు కాకపోవడంతో కోర్టు వారిపై వారెంట్లు జారీ చేసింది. దీంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.కోర్టు విచారణలకు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. న్యాయస్థానం జారీ చేసిన వారెంట్ల అమలులో ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## సిపిఎం ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

**గంగాదేవి సైదులు సిపిఎం మండల కార్యదర్శి**



**చౌటుప్పల్ విశాల భారతి:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 2026 జూలై 20న ఉదయం 10.30 గంటలకు చౌటుప్పల్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్లో నిర్వహించే ప్రాంతీయ సదస్సును పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సిపిఎం చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు. ఈ ప్రాంతీయ సదస్సుకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బీవీ రాఘవులు గారు ముఖ్య వక్తగా హాజరై ఎస్ఐఆర్ ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. పార్టీ జిల్లా,మండల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శాఖల కార్యదర్శులు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా పంతంగి అంకిరెడ్డిగూడెం ఎస్ లింగోటం జై కేసారం కుంట్ల గూడెం మందోల్లగూడెం పెద్ద కొండూరు చిన్న కొండూరు మల్కాపురం తూపు రాము పేట కైతాపురం ధర్మోజి గూడెం పార్టీ నాయకులకు ఆహ్వానాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్,పల్లె మధు,కృష్ణ బోదాస్ వెంకటేష్,ఎల్లమల్ల సంజీవ,జక్కిడి దేవేందర్ రెడ్డి,మీసాల శీను శాఖ కార్యదర్శులు రత్నం శ్రీకాంత్,జక్కిడి రమణారెడ్డి,కొంతం శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల మహేష్ పురుషోత్తం,తగరం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ &విద్యుత్ నిధులను గ్రామ అభివృద్ధికి ఇవ్వండి

**సుర్వి మల్లేష్ గౌడ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు**



**చౌటుప్పల్ విశాల భారతి:** మండలంలోని గ్రామపంచాయతీల 15వ ఆర్థిక సంఘం నిధులను, పెండింగ్లో ఉన్న విద్యుత్ బిల్లులను చెల్లింపుల పై జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండలాధ్యక్షులు,అంకిరెడ్డి గూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదనంతరం సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ..చౌటుప్పల్ మరియు సంస్థాన నారాయణపురం మండలం సర్పంచ్లు కలిసి 15 ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయతీల పెండింగ్ విద్యుత్ బిల్లులు చెల్లింపుల ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని,ఆ నిధులను గ్రామాల అభివృద్ధి పనులకే వినియోగించాలని కోరామని ఆయన తెలిపారు. అనిధులను గ్రామాల సమాఖ్య అభివృద్ధి,గ్రామినా ప్రజల సంక్షేమం మరియు స్థానిక సపరిపాలన వ్యవస్థ పలోపేతం కోసం మా యొక్క విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కొరమని ఈ సందర్భంగా అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరికటి నిరంజన్ గౌడ్, నందగిరి వెంకటేష్ గౌడ్, కే.స్వప్న,బి.మహేంద్ర మని,ఎస్.భారతమ్మ పాల్గొన్నారు.

## రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్ తీగల వంతెన నిర్మిస్తాం



- ప్రభుత్వ విప్ విజయరమణ రావు
- నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలి
- పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

**విశాల భారతి పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3 కోట్లతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు రూ. 3 కోట్ల నిధులతో బంధంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలించిన సమయంలో చెరువు కట్ట వద్ద మరింత సుందరంగా ఉండేందుకు తీగల వంతెన కూడా నిర్మాణం చేపడతామని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించడం జరిగిందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యతగా చేపట్టాలని నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని గుత్తేదారునికి సూచించడం జరిగిందని పెద్దపల్లి ప్రజలకు రానున్న రోజుల్లోనే మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,నుగుల్లా మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు స్థానిక కౌన్సిలర్,పురేళ్ళ శైలజా సుధాకర్,సంబంధిత ఇరిగేషన్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ ఉద్యమం కేసు విచారణకు తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరు



**సికింద్రాబాద్,విశాల భారతి :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన రైల్వే రైల్ రోకో ఉద్యమానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు తెలంగాణ జాగృతి మాజీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో చేపట్టిన రైల్ రోకో కార్యక్రమంలో కల్వకుంట్ల కవితతో పాటు తెలంగాణ జాగృతి నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైల్వే ట్రాక్‌పై నిరసన చేపట్టిన సందర్భంగా రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణలో భాగంగా శుక్రవారం కల్వకుంట్ల కవిత సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ఆవరణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా రైల్వే పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. విచారణ అనంతరం కేసును తదుపరి తేదీకి వాయిదా వేసినట్లు తెలిసింది.ఈ సందర్భంగా కోర్టు వద్దకు తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షుడు మల్లూరు అనిల్ కుమార్, గౌడ్ శీనుతో పాటు తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు చేరుకుని కల్వకుంట్ల కవితకు సంఘీభావం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వారు మరోసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కేసు విచారణ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోవడంతో కోర్టు పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసిన పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమం లో నాయకులు మల్లూరి అనిల్ కుమార్, కుప్ప శ్రీనివాస్ గౌడ్, కోలన్ శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ పీహెచ్‌సీలో బదిలీ సిబ్బందికి ఘన వీడ్కోలు



**మరిపెడ, విశాల భారతి:** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)లో సుదీర్ఘకాలం పాటు ప్రజలకు విశిష్ట సేవలందించి బదిలీపై వెళ్తున్న వివిధ విభాగాల సిబ్బందికి శుక్రవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ) డాక్టర్ భూక్యా రవి రాథోడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సిబ్బందిని అధికారులు, తోటి ఉద్యోగులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ, బదిలీ అయిన సిబ్బంది ఎన్నో సంవత్సరాల పాటు ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజారోగ్య పరిరక్షణలో వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, కొత్త విధి నిర్వహణ ప్రాంతాల్లో కూడా అదే అంకితభావంతో పనిచేసి ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బి. విజయకుమారి (32 సంవత్సరాలు), సీహెచ్. సరళ (31), మోహినమ్మ (30), వెంకటేశ్వర్లు (28), చంద్రకళ (18), ఏబీటీ సుందరి (18), నర్సబాయి (18), ఆర్. పద్మ (16), ఫెరోజ్ (10), సీనియర్ అసిస్టెంట్ ఎస్. రవిచంద్ర (4), ఎంఎల్‌హెచ్‌పీ సాయిశ్రీ (4) సంవత్సరాల పాటు మరిపెడ పీహెచ్‌సీలో సేవలందించి బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో డాక్టర్ పూజిత, డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్ సాగర్, పీహెచ్ఎన్ఓ మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, మాధవి, లలిత కుమారి, పల్లె దవాఖానా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని బదిలీ అయిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బానోత్ కోట్యకు మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ నివాళి



**మరిపెడ, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీకి చెందిన మెకానిక్ బానోత్ కోట్య పార్థివ దేహానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బానోత్ కోట్య మృతి బాధాకరమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు లాల్ సింగ్ నాయక్, స్థానిక సర్పంచ్ బద్రు నాయక్ , మాజీ సర్పంచ్ మంగీలాల్ నాయక్,రెడ్డి నాయక్,స్థానిక నాయకులు, రాములు నాయక్, ప్రియా శేఖర్, గ్రామ పెద్దలు, బంధువులు, అభిమానులు పాల్గొని బానోత్ కోట్యకు నివాళులర్పించారు.

## టీబీ రోగులకు చేయూత.. 397 మందికి పోషకాహార న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ స్నేహ షబరీష్ ఆదేశాలతో కార్యక్రమం
- టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద నెల రోజుల పోషకాహారం
- త్వరగా కోలుకునేందుకు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహార కిట్లు
- రోగులకు మెరుగైన చికిత్స అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:** టీబీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా యంత్రాంగం మరో కీలక అడుగు వేసింది. జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ షబరీష్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 397 మంది క్షయ (టీబీ) రోగులకు ఒక నెలకు సరిపడా పోషకాహార న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే మందులతో పాటు సమతుల్యమైన పోషకాహారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. అందుకే రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలతో ఈ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నట్లు వివరించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి మాట్లాడుతూ, పోషకాహారం తీసుకోవడం వల్ల టీబీ రోగుల రోగనిరోధక శక్తి పెరిగి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి రోగికి ప్రభుత్వ వైద్య సేవలు, మందులు, పోషకాహారం నిరంతరం అందేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన

- జడ్పీ సీఈఓ శిరీష




**కోదాడ, విశాలభారతి:** మండల పరిధిలోని దోరకుంట గ్రామపంచాయతీలో జడ్పీ సీఈవో శిరీష గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించినారు. అనంతరం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు సంబంధించిన వివిధ శాఖల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ పై బిఎల్ఓ లను ఆన్లైన్ వివరాలను సరైన వివరాలతో చేయగలరని సూచించారు. గ్రామపంచాయతీ నర్సరీ పరిశీలించి వన మహోత్సవంలో ప్లాంటేషన్, చెరువు గట్టుపై చెట్లను నాటాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్, గ్రామ సర్పంచి పాలకి సురేష్, ఎంపిఓ రాంబాబు, ఏపీవో టానియ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బిఎల్వో లు కృష్ణవేణి, అరుణ, ఆదిలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, సైదులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## హెల్మెట్ పెట్టుకోండి ప్రాణాలను కాపాడుకోండి

**నందగిరి వెంకటేష్ ట్రాఫిక్ సిఐ**

**చౌటుప్పల్ విశాల భారతి:** మున్సిపాలిటీ పట్టణంలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేశం హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన గురించి ట్రాఫిక్ రూల్స్ వివరించారు.విద్యార్థులు వివిధ ట్రాఫిక్ రూల్స్ మీ ఇంట్లో పెద్దవారికి ఈ విషయాలు చెప్పాలని అన్నారు.ముఖ్యమైన పది ట్రాఫిక్ రూల్స్ విద్యార్థులకు వివరించారు. హెల్మెట్ లేకుండా బండి నడపవద్దని మరియు మొబైల్స్ మాట్లాడుతూ బైకు రైడింగ్ చేయవద్దని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ సిగ్నల్ ఉన్నప్పుడు రోడ్డు దాటవలనని మరియు త్రిపుల్ రైడింగ్ చేయవద్దని బండి నడుపునప్పుడు ఇండికేటర్స్ తప్పకుండా వాడవలనని అలాగే నో పార్కింగ్ వద్ద వెహికల్ ని పార్కింగ్ చేయవద్దని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ గురించి వివరంగా వివరించారు. అలాగే విద్యార్థుల చేత తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు,ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, ట్రాఫిక్ ఎస్ఐ జి సైదిరెడ్డి ఆర్ ఎస్ ఐ ఆంజనేయులు ఏఎస్ఐ జంగయ్య మరియు ట్రాఫిక్ సిబ్బంది మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ట్రాఫిక్ సిఐ ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



# మరిపెడలో ఫైనాన్స్ సంస్థలు, జ్యువెలరీ షాపుల్లో భద్రతా తనిఖీలు

**అలారం వ్యవస్థ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్సైలు**



**మరిపెడ, విశాల భారతి**: మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని వివిధ ఫైనాన్షియల్ సంస్థలు, పాన్ బ్రోకర్స్, జ్యువెలరీ దుకాణాల్లో పోలీసులు శుక్రవారం భద్రతా తనిఖీలు నిర్వహించారు.మరిపెడ ఎస్సైలు గండ్రాతి సతీష్, ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముతూట్, ఐ ఐ ఎఫ్ ఎల్, కీర్తన, శ్రీరామ్ ఫైనాన్స్ శాఖ కార్యాలయాలతో పాటు పాన్ బ్రోకర్స్, జ్యువెలరీ షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల్లో ఏర్పాటు చేసిన భద్రతా ప్రమాణాలు, అలారం వ్యవస్థలు, సీసీటీవీ కెమెరాల కవరేజ్, రికార్డింగ్ విధానం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఆయా బ్రాంచ్ మేనేజర్లతో సమావేశమై భద్రతకు సంబంధించిన పలు సూచనలు చేశారు. గోల్డ్ లోన్ మంజూరు చేసే ముందు రుణగ్రహీతల పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలు, సమర్పించే బంగారం యాజమాన్యానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు.అలాగే గోల్డ్ లోన్ కోసం వచ్చే వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా, వారి ప్రవర్తనలో ఏవైనా సందేహాస్పద అంశాలు ఉన్నా వెంటనే మరిపెడ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సైలు సూచించారు.ఆస్తి నేరాల నివారణ, ఫైనాన్స్ సంస్థలు మరియు జ్యువెలరీ దుకాణాల భద్రతను మరింత పటిష్ఠం చేయడం లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## గాలివారిగూడెం టీలావత్ తండాలో సీసీ రోడ్డు ప్రారంభం



**మరిపెడ, విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని టీలావత్ తండాలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ రహదారి నిర్మాణం చేపట్టడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బల్లెం ఎల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎల్లబోయిన సోమయ్య, వార్డు సభ్యులు, తండా పెద్దలు, గ్రామస్థులు, తండావాసులు పాల్గొని సీసీ రోడ్డు పనుల ప్రారంభాన్ని స్వాగతించారు.

## ఆలయానికి ఇబ్బంది లేకుండా చర్యలు

**బాధితులకు అన్ని విధాలా అండ.. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని గంగారం గ్రామంలో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65 విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నేపథ్యంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం స్థానికులతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, గ్రామ పెద్దలతో కలిసి రహదారి మధ్యలో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ రహదారి విస్తరణ పనుల వల్ల ఆలయానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ పెద్దలు, స్థానికుల సూచనల మేరకు ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ముంబై జాతీయ రహదారి సమీపంలో ఉండటంతో ప్రతిరోజూ వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని, వారి మనోభావాలకు ప్రభుత్వం పూర్తి గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు.రహదారి విస్తరణ కారణంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని, వారికి ఆమోదయోగ్యమైన నష్టపరిహారం అందేలా ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని చెప్పారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ఈ అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో విద్యుత్ సమస్యలపై వినతి


**విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని**
**ఏఈకి వినతిపత్రం అందజేసిన 4వ వార్డు సభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి**




**విశాల భారతి అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ పరిధిలోని 4వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 4వ వార్డు సభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)కు వినతిపత్రం అందజేశారు. వార్డులోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లిఖితపూర్వకంగా వివరిస్తూ, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని కోరారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, 4వ వార్డులో సుమారు 30 కొత్త విద్యుత్ స్తంభాలకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా, వార్డులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయని, ప్రమాదాలు జరగకముందే వాటిని వెంటనే సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బీసీ కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, అవసరమైన చోట్ల విద్యుత్ లైన్ల విస్తరణ చేపట్టాలని కోరారు. ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా వార్డులో పెండింగ్‌లో ఉన్న అన్ని విద్యుత్ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వార్డు సభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి ఏఈని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన అసిస్టెంట్ ఇంజినీర్ సమస్యలను పరిశీలించి, నిబంధనల ప్రకారం దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వర్షాభావ పరిస్థితుల్లో వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలి

**వ్యవసాయ అధికారి పి. అనూరాధ**



**మొయినాబాద్, జూలై 17(విశాలభారతి):** ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం, దీర్ఘకాలిక డ్రై స్పెల్ కారణంగా మొయినాబాద్ మండలంలో భూగర్భ జలాల మట్టం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగులో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ సూచించింది. మొత్తం సాగు విస్తీర్ణంలో వరి పంట వేయకుండా, నీటి లభ్యతను బట్టి కొంత మేర మాత్రమే వరి సాగు చేపట్టి, మిగిలిన భూమిలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పి. అనూరాధ తెలిపారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో బోర్లలో నీటి లభ్యత తగ్గిపోవడంతో పాటు చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం చివరి దశలో కొంత వర్షపాతం నమోదైనా, నీటి వనరులు పూర్తిగా నిండే అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆర్థిక నష్టాలను నివారించవచ్చని సూచించారు. రైతులు బోర్లలో నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించే పద్ధతులను పాటించాలని, వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలతో సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని పి. అనూరాధ విజ్ఞప్తి చేశారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజనం



**మణుగూరు, విశాల భారతి :** దాన ధర్మ ట్రస్ట్ చైర్మన్ ఘంటారాధ ఆధ్వర్యంలో ఉచిత పాఠశాలలో ఉచిత విద్యను ఇటీవల ప్రారంభించారు. అందులో భాగంగా శుక్రవారం ఆ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని అందించారు. అశ్వాపురం మండలం మామిళ్ళ వాయి గుట్టబోరు గ్రామం ఆదివాసి గ్రామం లో దానాధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో పాఠశాలను నిర్మించారు. టీచర్ ని పెట్టి పిల్లలకు పాఠశాలలో బోధన, అలాగే ఆయాని పెట్టి ప్రతిరోజు 40 నుండి 50 మంది పిల్లలకు మధ్యాహ్నం భోజనం వారానికి రెండు కోడిగుడ్లు ఇవ్వటం జరుగుతుంది అని వారు తెలిపారు.

# విద్యార్థినిగా మారిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

- విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక దృష్టి
- పిల్లలతో ఆత్మీయంగా మమేకమైన కలెక్టర్
- విద్యార్థినులతో కలిసి కూర్చొని వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్
- నాణ్యమైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవల అమలుపై అధికారులకు కఠిన ఆదేశాలు
- ఆంగ్ల మాధ్యమ బోధన, డిజిటల్ తరగతులు, భవిష్యత్ మార్గదర్శక శిక్షణపై ప్రత్యేక దృష్టి
- విద్యాసంస్థల్లో వంద శాతం హాజరు, పరిశుభ్రత, ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి చేయాలని సూచన
- క్షేత్రస్థాయిలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం
- ఆకస్మిక తనిఖీలతో పాలనలో కొత్త ఒరవడి సృష్టిస్తున్న కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి:**

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అధికారిగా కాకుండా విద్యార్థినిగా మారి విద్యార్థినులతో కలిసి కూర్చొని వారి సమస్యలు, అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకోవడం విశేషంగా నిలిచింది. విద్యార్థినులకు అందుతున్న బోధన, మధ్యాహ్న భోజనం, వసతి, తాగునీరు, పరిశుభ్రత, ఇతర సౌకర్యాలపై స్వయంగా ఆరా తీసిన కలెక్టర్, విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా చిన్నగూడూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంతో పాటు జయ్యారం మండల ప్రజా పరిషత్ పాఠశాలను కూడా సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆహార పట్టికను తప్పనిసరిగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠ్యాంశాన్ని నాణ్యంగా బోధించడంతో పాటు ఆంగ్ల మాధ్యమ బోధన మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ తరగతుల ద్వారా బోధన నిర్వహించాలని, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే మార్గదర్శక తరగతులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిగత పరిశుభ్రత, యోగా, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థినులు, సిబ్బందికి నిర్దేశిత కాల వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, జాతీయ బాల ఆరోగ్య కార్యక్రమం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠ్య పుస్తకాలు, పాఠశాల దుస్తుల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి విద్యాసంస్థలు, వసతి గృహాల్లో వరుసగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విద్యార్థులకు అందుతున్న విద్య, ఆహారం, వసతి వంటి అంశాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. వ్యవసాయం, పంటల మార్పిడి విధానం, ఆరోగ్యం, పోషకాహారం తదితర ప్రజా సమస్యలపై కూడా క్షేత్రస్థాయిలో నేరుగా స్పందిస్తూ, సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, తహసీల్దార్ కిరణ్ కుమార్, జిల్లా శిశు అభివృద్ధి అధికారి వై. గాయత్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మరిపెడ ,విశాల భారతి:**

బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న, డాక్టర్ కిరణ్ సాగర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో, ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 150మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బాల వికాస సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, ఏఎన్ఎం లలిత,సహా కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, కవిత, ఆశ కార్యకర్తలు వెంకటరమణ, గ్రామ పెద్దలు, గ్రూప్ లీడర్లు ఉమా, గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ మర్డర్ కేసులో తీర్పు – నిసార్ అహ్మద్‌కు జీవిత ఖైదు

**రాజేంద్రనగర్,విశాల భారతి :**



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని అట్టాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పాత హత్య కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. 2017 సంవత్సరంలో నమోదు అయిన క్రైమ్ నం. 737/2017 కేసును సుదీర్ఘంగా విచారించిన రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా అదనపు జిల్లా న్యాయస్థానం (X ADJ కోర్ట్ ) నిందితుడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిసార్ అహ్మద్ (40) అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరానికి చెందినవాడు. లెదర్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న అతను, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించబడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి అతనిపై భారతీయ దండన చట్టంలోని సెక్షన్ 302 (హత్య), 201 (సాక్ష్యాలను నశింపజేయడం) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు సేకరించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు కోర్టులో బలంగా నిలిచాయి. ఈ మేరకు కోర్టు నిందితుడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు శిక్ష విధించింది. అదనంగా రూ.15,000 జరిమానా కూడా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ప్రజా అభియోగాధికారులుగా టి. వెంకటేశ్వర ప్రసాద్, పి. కృష్ణమూర్తి వాదనలు వినిపించగా, దర్యాప్తు అధికారిగా ఇన్‌స్పెక్టర్ జి. సురేష్ వ్యవహరించారు. అట్టాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో కేసు విచారణను సమర్థవంతంగా పూర్తి చేశారు. అలాగే కోర్టు విధుల్లో భాగంగా సీడీవో సిబ్బంది ఏ. అమృత, వెంకటేశ్ చారి తమ బాధ్యతలు నిర్వర్తించగా, సమన్లు అందజేయడంలో ప్రవీణ్‌కుమార్ సహకరించారు. లియాజన్ అధికారులుగా ఎస్. నర్సింహులు, జి. శివరెడ్డి పాల్గొన్నారు. సుదీర్ఘ కాలంగా కొనసాగిన ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో బాధిత కుటుంబానికి న్యాయం జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. నేరాలకు పాల్పడిన వారిపై చట్టం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేస్తుందని అధికారులు తెలిపారు.

## కేపీ హెచ్ బీ ఎస్‌హెచ్‌ఓగా విజయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ




**శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి**

**కూకట్ పల్లివిశాల భారతి :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా విజయ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సైబరాబాద్ కమిషనర్ జారీ చేసిన 55 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీల ఉత్తర్వుల మేరకు సైబర్ క్రైమ్స్ లో పనిచేసిన ఆయనను కెపిహెచ్బికు బదిలీ చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు అధికారులతో సమావేశమైన విజయ్ కుమార్, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడంతో పాటు చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఐటీ సంస్థలు అధికంగా ఉన్న మధాపూర్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని కోరారు.వివిధ కీలక పోలీస్ స్టేషన్లలో సేవలందించిన అనుభవం కలిగిన విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టడంతో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

## మధాపూర్ ఎస్‌హెచ్‌ఓగా కె.వి. సుబ్బారావు బాధ్యతల స్వీకరణ



**ఐటీ కారిడార్‌లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి**

**సైబరాబాద్ విశాల భారతి :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మధాపూర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా కె.వి. సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సైబరాబాద్ కమిషనర్ జారీ చేసిన 55 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీల ఉత్తర్వుల మేరకు కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన ఆయనను మధాపూర్‌కు బదిలీ చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీసు అధికారులతో సమావేశమైన సుబ్బారావు, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడంతో పాటు చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఐటీ సంస్థలు అధికంగా ఉన్న మధాపూర్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని కోరారు.వివిధ కీలక పోలీస్ స్టేషన్లలో సేవలందించిన అనుభవం కలిగిన సుబ్బారావు బాధ్యతలు చేపట్టడంతో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

## స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా 'బ్రహ్మర్షి పత్రీజీ' మూవీ పోస్టర్ ఆవిష్కరణ




**పాల్వంచ విశాల భారతి:** ధ్యాన జగత్ సృష్టికర్త బ్రహ్మర్షి పత్రీజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన 'బ్రహ్మర్షి పత్రీజీ' (ద కంప్లీట్ మాన్) సినిమా, ఈనెల 19న ఆదివారం రోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న సందర్భంగా పాల్వంచ, స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌లో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ జి. భాస్కరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమం నిర్వాహకులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ చిత్రం కొత్తగూడెంలోని మహేశ్వరి థియేటర్‌లో జూలై 19న ఉదయం 7:45 నుండి 10:45 గంటల వరకు ప్రదర్శితం కానుందని తెలిపారు. ధ్యాన మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుని జీవిత విశేషాలను ప్రతిబింబించే ఈ అద్భుత దృశ్యకావ్యాన్ని ప్రజలందరూ వీక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసరెడ్డి, పాల్వంచ సీనియర్ పిరమిడ్ మాస్టర్ టి. జయశ్రీ, పి.ఎస్.ఎస్.ఎమ్ ప్రతినిధులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన సమాఖ్య మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా బాణావత్ వెంకట్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక
- నూతన కమిటీని ప్రకటించిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**






తెలంగాణ గిరిజన సమాఖ్య అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్ 2లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన నిర్మాణ మహాసభలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి పాల్గొని నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా బాణావత్ వెంకట్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా మూడవత్ లోక్య, ఉపాధ్యక్షులుగా వంశీ, శ్రీనివాస్, సరిలాల్, మండల కార్యదర్శిగా లావుడ్య శంకర్, సహాయ కార్యదర్శులుగా అంగిడి అశోక్, సూర్య, కోశాధికారిగా లచ్చు నాయక్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా సురేష్, క్రాంతి, దేవరాజ్, ఇస్లావత్, దాస్, రాజు, బద్రు, ప్రియా, తిరుపతి, విజయ్, శ్రీదేవి, జ్యోతి, శ్రీను తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం సమాఖ్య మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు గిరిజనులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు బాణావత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ.. తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ గిరిజనుల హక్కుల సాధన, సంక్షేమం, అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘ ప్రతినిధులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# ఆటోలోంచి కింద పడిన ప్రైవేటు పాఠశాల చిన్నారి

- ఆటో డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం
- కింద పడిన చిన్నారి అక్క కేకలు వేయడంతో ఆగిన ఆటో
- చిన్నారికి తీవ్రమైన గాయాలు
- భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాల భారతి :**

ప్రైవేటు విద్యాసంస్థల వ్యాపార ధన దాహానికి ముక్కుపచ్చలారని చిన్నారులు ప్రమాదానికి గురవుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చుకుని ఏజెన్సీ ప్రాంతాలలో ప్రైవేట్ పాఠశాలలు నడుపుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రంలో పాఠశాలలకు ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టకుండా మూడేళ్ల నుంచి 13 ఏళ్ల చిన్నారుల వరకు అభద్రభావం నడుమ ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని చిన్నారుల భవిష్యత్తుతో పాఠశాల నిర్వాహకులు చెలగాటమాడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మండలంలోని చింతిర్యాల కాలనీ నుండి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులను తీసుకొస్తున్న ఆటోలోంచి చిన్నారి కిందపడి తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం ఆనందాపురం గ్రామానికి చెందిన బల్లెం లక్ష్మణ్ కుమార్, రమ్యకృష్ణ దంపతుల కుమార్తె అయిన బల్లెం హర్షశ్రీ ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతోంది. గురువారం చిన్నారి అమ్మమ్మ గారి ఊరైన చింతిర్యాల కాలనీ నుండి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు ఆటోలో తల్లిదండ్రులు ఆమెను పంపించారు. అయితే చింతిర్యాల కాలనీ నుండి అశ్వాపురంలోని పాఠశాల దగ్గర ఆమెను దింపాల్సి ఉండగా సదరు ఆటో డ్రైవరు పాఠశాల యాజమాన్యం సూచనల మేరకు ఆటోలో అధిక విద్యార్థుల సంఖ్య కనిపిస్తే వారిని చూసి తమ పాఠశాలకు మరికొంతమంది తల్లిదండ్రులు పిల్లలను పంపిస్తారన్న ఉద్దేశంతో ఆటోను నేరుగా అశ్వాపురం పంచాయతీలోని తండాకు తీసుకు వెళ్ళమని ఆటో డ్రైవర్ కు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆటో వేగంగా వెళుతున్న సమయంలో ఓ మూలమలుపు వద్ద చిన్నారి ఆటోలోంచి జారి పడిపోయింది. కిందపడిన విద్యార్థిని ఆర్తనాదాలు చేస్తున్నప్పటికీ వినిపించుకోని ఆటో డ్రైవర్ ఆటోను ముందుకు నడుపుతుండడంతో అదే ఆటోలో ఉన్న శ్రీ హర్ష అక్క వేదశ్రీ మా చెల్లి కింద పడిపోయిందని గట్టిగా కేకలు వేయడంతో డ్రైవర్ ఆటోను నిలిపాడు. అప్పటికే కింద పడిన విద్యార్థి తీవ్రంగా గాయపడి ఒల్లంతా రక్తస్రావం కావడంతో తొలుత వైద్యం నిమిత్తం స్థానిక ఆర్ఎంపి వైద్యుని తీసుకువెళ్లారు. ఆర్ఎంపీ సూచనల మేరకు అక్కడనుండి మణుగూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మణుగూరు ప్రభుత్వ వైద్య అధికారులు గాయపడిన చిన్నారికి చికిత్సలు చేసినప్పటికీ గురువారం సాయంత్రం విపరీతమైన వాంతులు కావడంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలానికి తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో చిన్నారిని భద్రాచలంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి వైద్య చికిత్సలు చేస్తున్నారు. అయితే చిన్నారి ఆరోగ్య పరిస్థితి పై 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచినట్లు వైద్యులు చెప్పారని తల్లిదండ్రులు తెలిపారు.

## ప్రమాదం జరిగినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా ?

ప్రైవేటు పాఠశాలకు చింతిర్యాల గ్రామీణ ప్రాంతం నుండి ఆటోలో వస్తున్న ఆరు సంవత్సరాల చిన్నారి ఆటోలోంచి కింద పడిపోయింది. కింద పడిన వెంటనే సమాచారం అందుకున్న ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు చిన్నారిని మెరుగైన వైద్యం కోసం పిల్లల ఆసుపత్రికి తరలించాల్సింది పోయి తొలుతవో ఆర్ఎంపి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి పరిస్థితి విషమించింది అని తెలిసిన తర్వాత భద్రాచలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే అక్కడ వైద్యుల ఐసీయూలో చేర్చే వరకు చిన్నారి వైద్యంపై పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిక్కిరిసేలా ప్రమాదపుటంచున ఆటోలలో విద్యార్థులను తరలిస్తూ ప్రమాదాలకు తావిస్తున్నారని హెచ్చరించిన సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు విద్యార్థుల రవాణాపై దృష్టి సారించకపోవడం నేడు ప్రమాదానికి దారి తీసిందని తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు అశ్వాపురం మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలలో మరో మారు ప్రమాదాలకు తావివ్వకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి ఆటోలో నుంచి పడిన విద్యార్థి ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టి చిన్నారికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు నడుపుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నీట్‌లో ప్రతిభ చాటిన మోడం మేఘన



- ప్రతిభకు పేదరికం అడ్డుకాదు మోడం మేఘన
- డాక్టర్ కావాలనే తపన ముందు పేదరికం ఓడింది
- కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల అభినందనలు
- గ్రామీణ విద్యార్థులకు మోడం మేఘన ఆదర్శం

**బూర్గంపాడు/ విశాలభారతి :**

చదువు మనిషికి ఎంత ముఖ్యమంటే మోడం మేఘనని అడిగితే చెబుతుంది.ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా, పేదరికం అడ్డొచ్చిన, కష్టపడే తత్వం, లక్ష్యంపై నిర్దిష్టమైన గురి ఉన్నప్పుడే మనల్ని విజయం వరిస్తుంది. బూర్గంపాడు మండలం మోతే పట్టినగర్ గ్రామానికి చెందిన మోడం మేఘన ఇటీవలె విడుదలైన నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి మోతే పట్టినగర్ యువతకు ఆదర్శంగా నిలిచింది. వైద్య విద్యలో ప్రవేశానికి అర్హత సాధించడంతో జిల్లా వ్యాప్తంగా మేఘన పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మేఘన తల్లిదండ్రులు మోడం వెంకటేశ్వర్లు, వెంకటరమణ దంపతుల కుమార్తె నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ చదువుపై అపారమైన ఆసక్తి పెంచుకుంది. తల్లిదండ్రులు తమ కుమార్తె చదువులో ఎలాంటి ఆటంకం రాకుండా తమ వంతు సహకారం అందించారు. మేఘన కూడా వారి ఆశలను వమ్ము చేయకుండా ప్రతి తరగతిలోనూ ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగింది.పదో తరగతి విద్యను సారపాకలోని ఎంఎస్ఆర్ స్కూల్ నందు పూర్తి చేసి తదుపరి భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించింది. అప్పటికే డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఆమె, అదే క్రమశిక్షణతో నీట్ పరీక్షకు సిద్ధమై ప్రతిరోజూ నిర్దిష్టమైన ప్రణాళికతో చదువుతూ నీట్ ప్రవేశ పరీక్షలో విజయం సాధించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మేఘనను అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఒక సాధారణ గ్రామీణ కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ప్రతిభ కనబరచడం గ్రామానికి గర్వకారణమని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేఘన మామయ్య నాని మాట్లాడుతూ, "పై చదువులు కొనసాగించాలనే ఆలోచనే చాలా కుటుంబాలకు కష్టంగా ఉండే పరిస్థితుల్లో, మేఘన డాక్టర్ కావాలనే లక్ష్యాన్ని చిన్నప్పటి నుంచే ఏర్పరుచుకుంది. ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించింది. ఇది మా కుటుంబానికే కాదు, మా గ్రామానికీ ఎంతో గర్వకారణం. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేం. భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.మేఘన విజయం గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ లక్ష్యాన్ని వదలకుండా కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని ఆమె నిరూపించిందన్నారు. డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకునేందుకు మేఘన వేసిన ఈ తొలి అడుగు భవిష్యత్తులో ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దిలసుఖనగర్‌లో మాంగళ్య షాపింగ్ మాల్ 32వ శాఖ ఘన ప్రారంభం



**ఎల్బీనగర్ విశాల భారతి :** 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది.దిలసుఖ్ నగర్ లో శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.రిబ్బన్ కటింగ్ అనంతరం నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, దిలసుఖ్ నగర్ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ:

- "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు.
- "మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో దిలసుఖ్ నగర్ ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు.రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది.ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.

దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది. ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే, మీడియా పిఆర్ఓ రవీంద్ర నాథ్ పాల్గొన్నారు.

# కన్నెపల్లి పంపులు... కల్వకుంట్లోళ్ల కట్టుకథలు

**కొన్ని వాస్తవాలు చెప్పకపోతే... కట్టుకథలే అసలు నిజాలుగా చలామణీ అవుతాయి. అందుకే వాస్తవాన్ని చెప్పడం ఎప్పుడైనా అనివార్యం. అవశ్యం. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే నోరు విప్పాల్సిన సందర్భమని నాకు అనిపిస్తోంది. అందుకే, ఈ ఎడిటోరియల్ రాయాలనిపించింది. అదేంటి అంటే గులాబీ పార్టీ కాళేశ్వరం, కన్నెపల్లి పంపుల గురించి ప్రచారం చేస్తున్న కట్టుకథలు. పిట్టకథలు, పితురు చెప్పేవారికి కట్టుకథలు చెప్పడం సామాన్యమైంది. అందుకే ఈ రోజు వారి కట్టుకథలు ఏంటో బహిర్గతం చేయాలని అనిపించింది. గోదావరిలో వరద నీరు కనిపించగానే కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంపులను వెంటనే నడపాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. వినడానికి ఆ వాదన ఆకర్షణీయంగానే అనిపిస్తున్నా.. వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా ఉంది.**

2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడంతో మొత్తం వ్యవస్థకు గట్టి దెబ్బ తగిలింది. దాదాపు లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టు... కోట్లాది ప్రజలకు అప్పనంగా తినడానికే సరిపోయింది. ఇక మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోసే వ్యవస్థ కేవలం నాలుగేళ్లు మాత్రమే పనిచేసింది. ఆ తర్వాత కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్ నిలిచిపోయింది. అయినప్పటికీ రైతులకు నీటి కొరత ఏర్పడలేదు. సాగు పూర్తిగా ఆగిపోలేదు. తాగునీటి సరఫరా నిలిచిపోలేదు. విద్యుత్ ఉత్పత్తి కూడా ఆగిపోలేదు. దీనికి ప్రధాన కారణం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిగా కాళేశ్వరం మీద ఆధారపడకపోవడమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే గోదావరి నదిపై ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీరాంసాగర్ దిగువ నుంచి వచ్చే గోదావరి ప్రవాహం, కడెం ప్రాజెక్టు నుంచి వచ్చే వరద నీరు, ఎస్సారెస్పీ నుంచి ఎల్లంపల్లి వరకు దాదాపు పది వేల చదరపు కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలో కురిసే వర్షాలే ఈ జలాశయానికి ప్రధాన ఆధారంగా నిలుస్తాయి. మేడిగడ్డ నుంచి నీటిని తిరిగి ఎత్తిపోసే కాళేశ్వరం వ్యవస్థ అదనపు వనరుగా మాత్రమే ఉపయోగపడుతుంది. ఎల్లంపల్లి జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు. ఇందులో 62 రేడియల్ గేట్లు ఉన్నాయి. గత పన్నెండేళ్ల రికార్డులను పరిశీలిస్తే కాళేశ్వరం ఉండకముందు కూడా, తర్వాత కూడా ఎల్లంపల్లి వరద నీటితో పలు మార్లు నిండింది. 2016 నుంచి ఇప్పటివరకు కనీసం 13 సార్లు గేట్లు ఎత్తాల్సి వచ్చింది. ఈ వాస్తవాలను చూస్తే ఎల్లంపల్లి నిండాలంటే తప్పనిసరిగా కన్నెపల్లి పంపులు నడవాలన్న వాదనకు ఆధారాలు కనిపించవు. కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తకపోతే ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుందని కూడా కొందరు చెబుతున్నారు. కానీ అది కూడా వాస్తవాలకు దూరంగానే ఉంది. ఎల్లంపల్లి జలాశయంలోని డెడ్ స్టోరేజ్ నుంచి కూడా ఎన్‌టీపీసీకి అవసరమైన నీటిని లిఫ్ట్ చేసి నిల్వ చేసుకునే సదుపాయం ఉంది. 2023 అక్టోబర్ నుంచి కాళేశ్వరం పంపులు నిలిచిపోయినా ఎన్‌టీపీసీ ఒక్కరోజు కూడా విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయలేదు. హైదరాబాద్‌కు ఎల్లంపల్లి నుంచి తాగునీటి సరఫరా కూడా ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగింది. ఈ పరిస్థితులు చూస్తే ప్రజలను భయపెట్టే ప్రచారానికి బలం కనిపించదు. కన్నెపల్లి వద్ద నీటిని నిల్వ చేయకపోతే పంటలు ఎండిపోతాయని చెప్పడం కూడా వాస్తవ పరిస్థితికి సరిపోదు. ఎందుకంటే కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కింద నేరుగా సాగునీరు అందుకునే ఆయకట్టు లేదు. ఇప్పుడు కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తితే అది వెంటనే ఏ రైతు పొలానికి చేరుతుందో స్పష్టంగా చెప్పగల పరిస్థితి కూడా లేదు. అందుకే ఈ ప్రచారాన్ని రైతులు కూడా ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కాళేశ్వరం పనిచేయకపోతే ఉత్తర తెలంగాణలో వ్యవసాయం దెబ్బతింటుందని కూడా ప్రచారం చేస్తున్నారు. కానీ అధికారిక గణాంకాలు అందుకు భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. 2023-24లో రాష్ట్రంలో వానాకాలం, యాసంగి కలిపి 118.11 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 2024-25లో అది 127.04 లక్షల ఎకరాలకు పెరిగింది. 2025-26లో మరోసారి పెరిగి 129.80 లక్షల ఎకరాలకు చేరింది. అంటే మేడిగడ్డ కుంగిపోయిన తర్వాత కూడా వరి సాగు తగ్గకుండా మరింత పెరిగింది. వరి సాగు పెరగడానికి కేవలం కాళేశ్వరం ఒక్కటే కారణమని చెప్పడం సరైన విశ్లేషణ కాదు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్, వేల సంఖ్యలో బోర్లు, భూగర్భ జలాలు, పాత సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల పునరుద్ధరణ, వర్షపాతం, మార్కెట్‌లో లభించిన ప్రోత్సాహకాలు వంటి అనేక అంశాలు కలిసి వ్యవసాయానికి తోడ్పడుతున్నాయి. అందువల్ల సాగు విస్తీర్ణం పెరిగిన ప్రతిసారి మొత్తం క్రెడిట్‌ను ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే ఆపాదించడం వాస్తవాలను విస్మరించినట్లే అవుతుంది. అసలు నీటి పారుదల రంగమే ఎవరికీ అర్థం కానీ ఒక సంక్లిష్టమైన అంశం. అందుకే ఈ విషయంలో ఎక్కువ సార్లు ఏం చెబితే అదే నిజంగా చలామణి అవుతుంది. అందుకే ఒకవైపు డ్రామారావు, మరొకవైపు అగ్గిపెట్టె హరీష్ రావు ఒకరిని మించి మరొకరు పోటీ పడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న చర్చలో మరో ముఖ్యమైన అంశం సాంకేతిక వాస్తవాలు. గోదావరిలో నీరు కనిపించిందని పంపులు వెంటనే నడపలేరు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని మోటార్లు పనిచేయాలంటే మేడిగడ్డ బ్యారేజీ వద్ద కనీసం 93.50 మీటర్ల నీటిమట్టం ఉండాలి. ఆ స్థాయికి నీరు చేరినప్పుడే 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న పంపులు నీటిని సమర్థంగా ఎత్తిపోసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. జూలై 11న మేడిగడ్డ వద్ద నీటిమట్టం 89.90 మీటర్లు మాత్రమే నమోదైంది. జూలై 13న అది మరింత తగ్గి 89.30 మీటర్లకు చేరింది. అంటే పంపులు నడవడానికి అవసరమైన స్థాయి కంటే మూడు నుంచి నాలుగు మీటర్లు తక్కువగా ఉంది. అదే సమయంలో గోదావరిలో ప్రవాహం కూడా వేగంగా తగ్గింది. జూలై 11న 63 వేల క్యూసెక్కులుగా ఉన్న ప్రవాహం, రెండు రోజులకే 28 వేల క్యూసెక్కులకు పడిపోయింది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గితే ప్రాణహిత ప్రవాహం కూడా వెంటనే తగ్గిపోతుంది. అలాంటి పరిస్థితుల్లో బ్యారేజీలో నీటిని నిల్వ చేయకుండా కేవలం ప్రవాహాన్ని చూసి పంపులు నడపాలనుకోవడం ఆచరణ సాధ్యం కాదు. ఇక్కడే ముఖ్య

**నదిలో ప్రవాహం కనిపించడం ఒక విషయం అయితే.. పంపులు పనిచేయడానికి అవసరమైన నీటిమట్టం ఉండడం మరో విషయం. కన్నెపల్లి పంపులు ఆన్ చేయకపోతే పంటలు ఎండిపోతాయని, ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుందని, తెలంగాణ చీకట్లో మునిగిపోతుందని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమో ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అందుకే ప్రశ్నిస్తూ ఈ కాలమ్ రాస్తున్నాను. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు 2019 జూన్ 21న ప్రారంభమైంది.**

మంత్రి రేవంత్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు. గోదావరిలో పారుతున్న నీటినే నేరుగా ఎత్తిపోసే అవకాశం ఉంటే, మేడిగడ్డ బ్యారేజీని వేల కోట్ల రూపాయలతో ఎందుకు నిర్మించాల్సి వచ్చిందనే ప్రశ్నకు ఇప్పటివరకు ఎవరూ సాంకేతికంగా వివరణ ఇవ్వలేదు. బ్యారేజీ నిర్మాణం వెనుక ఉన్న అసలు ఉద్దేశమే అవసరమైన నీటిమట్టాన్ని నిల్వ చేయడమే. రిటైర్డ్ ఇంజినీర్ల అంచనా ప్రకారం కన్నెపల్లి పంప్‌హౌస్‌లోని అన్ని పంపులు ఒకేసారి 24 గంటల పాటు నిరంతరంగా పనిచేస్తే రెండు నుంచి మూడు టీఎంసీల వరకు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం అక్కడి పరిస్థితి గతంలా లేదు. మేడిగడ్డ ఘటన తర్వాత పంప్‌హౌస్ సామర్థ్యం, యంత్రాల స్థితి, అన్ని పంపులు ఒకేసారి పనిచేసే పరిస్థితి ఉందా లేదా అనే అంశాలపై స్పష్టత అవసరం ఉంది. ఒకవేళ కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తినా అది నేరుగా ఎల్లంపల్లికి చేరదు. ముందుగా అన్నారం బ్యారేజీకి చేరాలి. అక్కడి నుంచి సుందిళ్లకు వెళ్లాలి. ఈ రెండు దశల్లోనూ నీటిని నిల్వ చేసి, మళ్లీ పంపింగ్ చేసిన తర్వాతే ఎల్లంపల్లికి చేరుతుంది. కాబట్టి ఇది ఒకే దశలో పూర్తయ్యే ప్రక్రియ కాదు. ప్రతి దశలో నీటి లభ్యత, నిల్వ సామర్థ్యం, పంపింగ్ పరిస్థితులు అనుకూలంగా ఉండాల్సి ఉంటుంది. ఇప్పటికే జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ మూడు బ్యారేజీల్లో నిర్మాణపరమైన సమస్యలు ఉన్నాయని పేర్కొంది. అలాంటి పరిస్థితుల్లో ఎన్‌డీఎస్ఏ లేదా కేంద్ర జల సంఘం అనుమతులు లేకుండా ఈ బ్యారేజీలను పూర్తిస్థాయిలో నిర్వహించడం సురక్షితం కాదని నిపుణులు చెబుతున్నారు. ప్రాణహితలో భారీ వరద ప్రవాహం ఉన్నప్పుడు కొంత మేర పంపింగ్ చేసే అవకాశం ఉండవచ్చు. కానీ ఆ వరద ఎంతసేపు కొనసాగుతుంది? ఎత్తిపోసిన నీటిని అన్నారం, సుందిళ్లలో ఎలా నిల్వ చేస్తారు? గేట్లు తెరిచి ఉంటే నీరు ఎలా ఆగుతుంది? గేట్లు మూసే పరిస్థితి ఉందా? అనే ప్రశ్నలకు కూడా స్పష్టమైన సాంకేతిక సమాధానాలు అవసరం ఉన్నాయి. ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించాల్సిన బాధ్యత నిపుణులపైనే ఉంది. గతంలో మేడిగడ్డ నిర్మాణాన్ని తప్పుబట్టిన కొందరు రిటైర్డ్ ఇంజినీర్లు ఇప్పుడు అదే వ్యవస్థ ద్వారా నీటిని ఎత్తాలని సూచించడం కూడా చర్చకు దారితీస్తోంది. ఎన్‌డీఎస్ఏ అనుమతులు లేకుండానే బ్యారేజీలను నిర్వహించాలని ఎందుకు కోరుతున్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనిచేసిన నాలుగేళ్లలో మేడిగడ్డ నుంచి 163 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. అందులో 63 టీఎంసీల నీటిని తిరిగి దిగువకు విడుదల చేయాల్సి వచ్చినా, మిడ్‌మానేరు, అనంతసాగర్, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ వంటి జలాశయాల్లో నీటిని నిల్వ చేయగలిగారు. దాంతో కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెరిగింది. రైతుల బోర్లు, బావుల్లో నీటి లభ్యత కూడా మెరుగుపడింది. ఈ పరిమిత ప్రయోజనాలను ఎవరూ తిరస్కరించలేరు. అదే సమయంలో మరో వాస్తవాన్ని కూడా విస్మరించలేం. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భారీ ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ కేవలం నాలుగేళ్లకే దెబ్బతినడం అత్యంత తీవ్రమైన వైఫల్యంగా మిగిలిపోయింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించామని చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, అదే ప్రాజెక్టులో జరిగిన ఈ లోపానికి కూడా బాధ్యత వహించాల్సిందే. విజయాన్ని మాత్రమే తమ ఖాతాలో వేసుకుని, వైఫల్యాన్ని మాత్రం పక్కన పెట్టడం ప్రజలు అంగీకరించే పరిస్థితి లేదు. కాళేశ్వరం భవిష్యత్తుపై నిర్ణయాలు రాజకీయ నినాదాల ఆధారంగా కాకుండా సాంకేతిక నివేదికలు, భద్రతా ప్రమాణాలు, నీటి లభ్యత, రైతుల అవసరాలు, ప్రజాధన పరిరక్షణ వంటి అంశాల ఆధారంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలకు వాస్తవాలు చెప్పడం ప్రభుత్వాల బాధ్యత అయితే, వాస్తవాలను అంగీకరించడం ప్రతిపక్షాల బాధ్యత. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుల విషయంలో భావోద్వేగాల కంటే శాస్త్రీయ దృక్పథానికే ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. అయితే, భావోద్వేగాలు రగిల్చి దాని ఆధారంగా రాజకీయం పబ్బం గడుపుకునే ఒక ముఠా మనకు తెరపైకి ప్రధానంగా కనిపిస్తుంది. ఆ ముఠాను గోలుసుల తో బంధించి... మరొక ఫాంహౌసులో నిలువరించాల్సిన అనివార్యత ఉందని గుర్తు చేస్తున్న.



సత్తు మల్లేష్,
కరీంనగర్ గ్రంథాలయ కమిటీ చైర్మన్



# ఇంగ్లిష్ రాదని ఆటపట్టించేవారు!

తన పాఠశాల రోజుల గురించి కథానాయిక భాగ్యశ్రీ బోర్సే ఆసక్తికరమైన విషయాల్ని పంచుకుంది. ఇంగ్లిష్ రాకపోవడంతో అందరూ తనను ఆటపట్టించేవారని, నాటి అవమానాలను సవాలుగా తీసుకొని చదువుల్లో రాణించానని చెప్పుకొచ్చింది. ఇటీవల ఓ కాలేజీ విద్యార్థులతో జరిపిన ముఖాముఖిలో ఆమె ఈ సంగతుల్ని వెల్లడించింది. 'మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో నా బాల్యం గడిచింది. అక్కడే మరాఠీ మీడియం స్కూల్‌లో చదువుకున్నా. కొన్నాళ్ల తర్వాత నాన్న ఉద్యోగరీత్యా మా కుటుంబమంతా నైజీరియాకు షిఫ్ట్ అయ్యాం. అక్కడ ఇంగ్లిష్ మీడియం కావడంతో ఇబ్బందులు మొదలయ్యాయి. నాకేమో మరాఠీ, హిందీ తప్ప మరో భాష తెలియదు. ఇంగ్లిష్ రాదని స్కూల్లో అందరూ హేళన చేసేవారు. జోక్స్ వేస్తూ ఆటపట్టించేవారు. అయినా నేను ఏ మాత్రం కుంగిపోలేదు. అవహేళనలను ఛాలెంజ్‌గా స్వీకరించా. కొద్దిరోజుల్లోనే ఇంగ్లిష్‌పై పట్టుసాధించాను. ఆ తర్వాత కొన్నాళ్లకు ఇంగ్లీష్‌లో అనర్గళంగా ప్రసంగించే స్థాయికి చేరుకున్నా. పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే ఎలాంటి సవాళ్లనైనా అధిగమించవొచ్చని నా స్కూల్ డేస్‌లోనే అర్థమైంది' అని చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఈ భామ 'లెనిన్' సినిమాతో కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.